చైనా దేశములో చాలాకాలం క్రితం చెర్రి పండ్లు అమ్ముకునే ఒక దయగలిగిన మనుష్యుడు ఉండేవాడు. ఒక చిన్న బాలుడు ఆ చెర్రి పండ్లు చూసి మక్కువ పడ్డాడు. చేతిలో డబ్బుల్లేవు. ఆ పిల్లవాని హృదయాలోచన గమనించిన చెర్రి పండ్లవాడూ -"బాబూనీకు చెర్రి పండ్లు కావాలా?" అంటూ అడిగాడు.

"అవున"ని తలూపాడు. ఆ దయగల పండ్లవాడు – "నీ చేతులు చాపు" అన్నాడు. ఆ చిన్నవాడు తన చేతులను వెనకాలనే పెట్టుకున్నాడు. "నీ చేతులు చాపు నాయనా" అన్నాడు. ఆ ఆ పండ్లవాడు మరల చిన్నవాడు తన చేతులను వెనకాలనే బిగదీసుకుని పట్టుకున్నాడు.

ఆ పండ్లవాడే చివరికీ, ఆ పిల్లవాని చేతులు తీసుకొని వాని గుప్పిలి విప్పి, వాని చేతులనిండా చెర్రిపండ్లు నింపేసాడు.

ఇదంతా గమనిస్తున్న ఆ పిల్లవాని తల్లి – "ఆయన నీ చేతులు చాపు అన్నప్పుడు నీవెందుకు చాపలేదు" అని అడిగింది.

అప్పుడా పిల్లవాడు – "ఎందుకంటే, ఆయన చేతులు పెద్దవి. నా చేతులు చిన్నవి. నేను తీసుకుంటే ఒకటో, రెండో తీసుకుంటాను. ఆయనే ఇస్తే చాలా వస్తాయి కదా మమ్మీ!" అన్నాడు.

అవును, మన దేవుడు కూడా మనకు సమృద్ధిగానే ఇస్తాడు. ఆయన చేతులు, ఆ పండ్లవాని చేతులకన్నా ఎన్నో రెట్లు పెద్దవి! ఆయన అడుగువాటికంటే, ఊహించువాటికంటే అత్యధికముగా ఇయ్యగలిగిన దేవుడు!